క్లుప్తంగా

బాధిత కుటుంబానికి సహాయం


బాధిత కుటుంబానికి దుస్తులు, బియ్యం అందజేస్తున్న నాయకులు

దత్తిరాజేరు: మండలంలోని టి.భూర్జవలసలో సోమవారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో గవిడి గౌరినాయుడుకు చెందిన పూరిల్లు దగ్ధ మైంది. సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ క్రాంతికుమార్ దుస్తులు, 25 కిలోల బియ్యం మంగళవారం అందజేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ పండగ


అమ్మవారి ఆలయానికి ప్రభలతో ఊరేగింపుగా వెళుతున్న పద్మశాలీలు

వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో బంగారమ్మ తల్లి పండగను పద్మశాలి కులస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏటా వరి నాట్లు పూర్తయిన తర్వాత బంగారమ్మ పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పద్మశాలి కులపెద్దలు తెలిపారు. ఈ ఏడాది కూడా అమ్మవారి ఆలయానికి ప్రభలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక


విద్యార్థి బాలాదిత్యను అభినందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

చీపురుపల్లి: రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు పట్టణంలోని సన్‌వ్యాలీ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి పి.బాలాదిత్య ఎంపికయ్యాడు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన అండర్–14 జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. పాఠశాల ఏఓ అప్పలనాయుడు, పీఈటీ కంది సత్యనారాయణ, కోచ్ ఎస్.శేఖర్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

రైస్ కార్డుల పంపిణీ


లబ్ధిదారులకు రైస్ కార్డులు అందజేస్తున్న శ్రీనివాసనాయుడు

చీపురుపల్లి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. చీపురుపల్లి గ్రామ సచివాలయం–5 పరిధిలో పలువురికి మంజూరైన రైస్ కార్డులను పట్టణంలో జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ, కు లం, మతం, చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పతివాడ రాజారావు, ప్రభాత్, రామకృష్ణ, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏయూ స్పోర్ట్స్ బోర్డ్ మెంబర్‌గా వేణు


ఏయూ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ విజయ్‌మోహన్ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న వేణు

చీపురుపల్లి: ఆంధ్రాయూనివర్సిటీ(ఏయూ) స్పోర్ట్స్ బోర్డు మెంబర్‌గా 2023–24 సంవత్సరానికి సంబంధించి పట్టణానికి చెందిన కోరాడ వేణు నియమితులయ్యారు. ఈ మేరకు ఏయూ స్పోర్ట్స్ బోర్డు చైర్మన్, వైస్ ఛాన్సలర్, ట్రెజరర్, రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈనెల 25న ఆంధ్రాయూనిర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ హాల్‌లో వేణు నియామకపత్రం అందుకున్నారు. ఈయన అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. స్థానికులు ఆయనకు మంగళవారం అభినందనలు తెలిపారు.

ప్రకృతి వరిలో సాగుదాం

- వేపాడ మండలంలో 4,948 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ విధానంలో వరిసాగు
- విత్తన శుద్ధి నుంచి తెగుళ్ల నివారణ వరకు జీవామృతాలు, కషాయాల వినియోగం


చినగుడిపాలలో వరిపంటకు జీవామృతం వేస్తున్న మహిళా రైతు

వేపాడ: మండలంలోని పలువురు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానంలో వరి పంటను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పంటకు రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల పెట్టుబడి ఎక్కువ కావడం, గిట్టుబాటు కూడా కాకపోవడంతో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తున్నారు. మండలం లోని 27 పంచాయతీల్లో ఏపీసీఎన్ఎఫ్ నేతృత్వంలో 4,948.76 ఎకరాల్లో 4,812 మంది రైతులు ఖరీఫ్ వరి పంటను ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేస్తున్నారని ఏపీ సీఎన్ఎఫ్ మండల యాంకర్ సన్యాసమ్మ తెలిపారు. వరి నారు మడుల తయారీ నుంచి దమ్ము చేయడం , తెగుళ్ల నివారణ...ఇలా అన్నింటిలోనూ ప్రకృతి వ్యవసాయ విధానాలనే అవలంభిస్తున్నారు. రైతులకు సాగు సంబంధిత సలహాలతో పాటు తెగుళ్ల నివారణకు వినియోగించే ఘన, ద్రవజీవామృతాల తయారీపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. వరి పంట సాగుకు ఎంపిక చేసుకున్న పొలాల్లో వేసవిలోనే రైతులు పచ్చిరొట్ట ఎరువులు, నవధాన్యాలు సాగు చేశారు. 45 రోజుల తర్వాత వాటిని కలియదున్నారు. నారు పోసేటప్పుడు విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేశారు. ఇలా చేయడం వల్ల విత్తనాల ద్వారా సంక్రమించే కొన్ని చీడపీడలను ముందుగానే అదుపు చేయవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చెబుతున్నారు. దేశవాళీ ఆవుల వ్యర్థాలు, ప్రకృతిలో లభించే వివిధ రకాల మొక్కల ఆకులతో తయారు చేసే ఘన, ద్రవ జీవామృతాలు, కషాయాలతో తెగుళ్లను నివారించవచ్చని, పంట అధిక దిగుబడికి ఇవి దోహదపడతాయని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అంటున్నారు. వాటిని తయారు చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్నారు.

అగ్గి తెగులు నివారణకు:
వరి పంటను ఆశించే అగ్గి తెగులుకు మారేడు పత్రకషాయంతో చెక్ పెట్టవచ్చు. 5 కిలోల మారేడు


చినగుడిపాలలో రైతులకు తూటికాడ కషాయం తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది


వేపాడలో రైతులతో బ్రహ్మాస్త్రం తయారు చేయిస్తున్న సిబ్బంది

ఆకులు, అయిదు కిలోల ఆవుపేడ, పదిలీటర్ల గోమూత్రం, ఇంగువ, నీరు కలిపి రెండు పొంగులు వచ్చే వరకు మరిగించి ఈ కషాయాన్ని తయారు చేసుకోవాలి. ఈ కషాయాన్ని 100 లీటర్ల నీటితో కలిపి ఎకరానికి పిచికారీ చేసుకోవాలి.

పొడ తెగులు నివారణకు :
ఇంగువ ద్రావణంతో వరిలో పొడ తెగులును నివారించవచ్చు. 5 కిలోల దేశవాళీ ఆవుపేడ, 5 లీటర్ల మూత్రం, 5 లీటర్ల నీటిని కలిపి రెండురోజులు ఒక


రాయుడుపేటలో ప్రయోగాత్మకంగా జీవామృతం తయారీని వివరిస్తున్న ఆర్టీఓ హేమసుందర్

ప్లాస్టిక్ బకెట్‌లో మురగబెట్టాలి. తర్వాత దానికి 150 గ్రాముల ఇంగువ కలిపి 2 లీటర్ల వేడినీటిలో కరిగించాలి. ఈ ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ఆకుముడత నివారణకు:
పచ్చి మిర్చి, వెల్లుల్లి ద్రావణంతో ఆకుముడత తెగులును నివారించవచ్చు. 500 గ్రాముల వెల్లుల్లి, 2 కిలోల పచ్చిమిర్చి పేస్టును 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ ద్రావణాన్ని పిచికారీ చేసే ముందు వరి చేనుపై తాడుతో లాగాలి.

రైతులను చైతన్యవంతం చేస్తున్నాం..

గ్రామాల్లో శతశాతం ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులను చైతన్య పరుస్తున్నాం. రైతులకు జీవామృతాలు, కషాయాల తయారీ, వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం. వరితో పాటు రబీలో అపరాలు, కూరగాయలు, ఆకుకూరలు, మొక్కజొన్న పంటలు సాగుచేసేలా ఇప్పటి నుంచే రైతులను సమాయత్తం చేస్తున్నాం.

– హేమసుందర్, ఏపీ సీఎన్ఎఫ్ ఆర్టీఓ

పేదప్రజల సంక్షేమమే ధ్యేయం


మహిళకు సీఎం జగన్ సందేశ పత్రాన్ని అందజేస్తున్న నాయకులు, అధికారులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. గరివిడి మండలంలోని శివరాం గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను ఆరాతీశారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, కోనూరు పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, స్థానిక నాయకులు గవిడి శ్రీధర్,గవిడి దాలినాయుడు, గుడివాడ తమ్మినాయుడు,పోలీస్ నాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా


రాజకీయపార్టీల నాయకులతో సమావేశమైన ప్రత్యేకాధికారి సుదర్శన్‌దొర

శృంగవరపుకోట: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీకి ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోందని, అందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందివ్వాలని మండల ప్రత్యేకాధికారి సుదర్శన్‌దొర కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ అధికారులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్హులందరితో ఓటు నమోదుకు దరఖాస్తు చేయించాలని సూచించారు. అలాగే గ్రామాల నుంచి వలస వెళ్లిపోయిన వారు, చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులను ఓటర్లగా చేర్చేందుకు, అనర్హులను తొలగింపులో ఎటువంటి రాగద్వేషాలు, అభిమానాలకు అవకాశం లేకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎలక్షన్ డీటీ తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం


పురిటిపెంటలో నిర్మించిన సీసీ రోడ్డు

మెంటాడ (గజపతినగరం రూరల్): పురిటిపెంట గ్రామంలో ప్రధాన రహదారిని అనుసంధానిస్తూ రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించామని మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు మండ ల సురేష్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బొత్సఅప్పలనరసయ్య చొరవతో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.10 లక్షలు మంజూరయ్యాయని, అలాగే మరో రూ.10 లక్షలు15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ ముఖద్వారం వద్ద ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామంలోని రచ్చబండ వరకు రోడ్డు నిర్మించామని చెప్పారు.

సులభంగా అర్థమయ్యేలా బోధన


మాట్లాడుతున్న స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ రమేష్ కుమార్

గజపతినగరం: ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, స్థానిక బాలికోన్నత పాఠశాల హెచ్ఎం సీహెచ్.రమేష్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి,వారి అభ్యసన స్థాయి మెరుగుపరిచేలా చూడాలని అన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు టీఎల్ఎంను (టీచర్ లెర్నింగ్ మెటీరియల్) పిల్ల లకు చూపిస్తూ బోధించాలని చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగం అభివృద్ధికి అనేక చర్యలు తీసు కుంటున్నారని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పని చేయాలని సూచించారు. సీఆర్పీ శ్రీనివాసరావుతో పాటు ఎస్ఆర్పీ, డీఆర్పీలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వే


జియ్యన్నవలసలో వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

బొండపల్లి: మండలంలోని బొండపల్లి, దేవుపల్లి పీహెచ్‌సీల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది 'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వే చేపడుతున్నారు. ఇంటింటికీ వలంటీర్లతో కలిసి వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య సమాచారాన్ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి టోకెన్‌లు అందజేసి, ఈనెల 30 నుంచి సచివాల యాల పరిధిలో నిర్వహించే వైద్యశిబిరాలకు హాజరు కావాలని సూచిస్తున్నారు. సర్వేను బొండపల్లి,దేవుపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు ఎల్.సత్యనారాయణ, జె.ఝాన్సీ పర్యవేక్షిస్తున్నారు.

ఆధార్ అనుసంధానం తప్పనిసరి


ఆధార్ అనుసంధాన ప్రక్రియను పరిశీలిస్తున్న ఏడీ శివకుమార్

మెంటాడ(గజపతినగరం రూరల్): విద్యుత్ మీటర్లు ఎవరి పేరు మీద ఉన్నాయో వారంతా తమ సర్వీస్ నంబర్లకు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయించు కోవాల్సిందేనని గజపతినగరం విద్యుత్ శాఖ ఏడీ శివకుమార్ తెలిపారు. మండలంలోని గంగచోళ్లపెంట గ్రామంలో జేఎల్ఎం, వలంటీర్లు మంగళవారం చేపట్టిన ఆధార్ అనుసంధాన ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 20వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, 10 వేల కనెక్షన్లకు మాత్రమే ఆధార్ అనుసంధానం పూర్తయిందని తెలిపారు. శతశాతం ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలని జేఎల్ఎంలకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.

పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం..


చెత్తసేకరణ బుట్టలు పంపిణీ చేస్తున్న నాయకులు

బొండపల్లి: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు మీసాల తులసీరాం అన్నారు. ప్రభుత్వం సమకూర్చిన చెత్తసేకరణ బుట్టలను గొట్లాం సచివాలయంలో ఆ గ్రామస్తు లకు మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లలో చెత్తను ఆరు బయట, కాలువల్లో పారబోయ కుండా ఇళ్ల వద్దకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల చాలా వరకు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ద్వారకామయి'కి నిత్యవసరాల పంపిణీ

విజయనగరం: వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పూల్‌బాగ్‌లో ఉన్న ద్వారకమయి అంధుల పాఠశాల విద్యార్థులకు బియ్యం, నిత్యవసర వస్తువులు మంగళవారం పంపిణీ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళకు కుట్టు మిషన్ అందించారు. ఈ సందర్భంగా వనిత విజయం అధ్యక్షురాలు ప్రభ మాట్లాడుతూ క్లబ్ ప్రారంభం నుంచి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ ఆలవెల్లి శేఖర్, డిమ్స్ రాజు, కుసుమంచి వెంకటరావు, గుప్త, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు


శ్రీనివాసునికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ గంగానగర్‌లో కొలువై ఉన్న శ్రీ అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీనివాసునికి మంగళవారం పంచామృతభిషేకాలు నిర్వహించారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయ అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజమన్నే, భక్తులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలకు డిమాండ్


ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి పాత్రుడు

శృంగవరపుకోట: ప్రభుత్వ నిబంధనలను పాటించ కుండా పట్టణంలో నిర్వహిస్తున్న రెండు ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి కె.సన్యాసిపాత్రుడు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ–2 గణపతిలక్ష్మికి మంగళవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి, ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ రెండు స్కూళ్లు నడుపుతున్నారని, పిల్లల అవసరాలకు తగిన విధంగా మరుగుదొడ్లు లేవని, స్కూళ్లకు సరైన రోడ్డు లేదని, అగ్నిప్రమాదం జరిగితే అగ్నిమాపక వాహనం కూడా వెళ్లలేదని చెప్పారు. 1,000 మందికి పైగా విద్యార్థులు, వారి కోసం వచ్చి వెళ్లే తల్లిదండ్రులు ఇరుకు రోడ్డులో ఇబ్బందులు పడుతున్నారని, క్రీడామైదానాలు లేవని తెలిపారు.

జీఈఆర్ సర్వేపై సమీక్ష


శృంగవరపుకోట: సంతగవిరమ్మపేటలో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ శేషుబాబు

వేపాడ: జీఈఆర్ (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) సర్వేపై మండలంలోని సోంపురం ఉన్నత పాఠశాలలో, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వలంటీర్లతో ఎంఈఓ బాల భాస్కరరావు నేతృత్వంలో ఎంపీడీఓ బి. ఎస్. ఎన్.కూర్మనాథ్ పట్నాయక్ మంగళవారం సమీ క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 5 సంవత్సరాల నుంచి 18 ఏళ్ల లోపు పిల్లల్లో చదువు మానేసిన వారిని గు ర్తించాలని సూచించారు. ఈ–క్రాప్ నమోదుపై సచివాలయ సిబ్బందిని ఆరా తీశారు. పశువులకు సోకే సీజనల్ వ్యాధులు, వ్యాక్సినేషన్‌పై పాడి రైతులకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్షలు చేయించాలని సూచించా రు. సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, హెచ్ఎం బి.పి.ఏ.రాజు పాల్గొన్నారు.

సంతగవిరమ్మపేటలో..
శృంగవరపుకోట: జీఈఆర్ సర్వేపై ఎంపీడీఓ శేషుబాబు సంతగవిరమ్మపేట సచివాలయంలో వలంటీర్లతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇప్పటి వరకు చేసిన సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పూర్తి వివరాలు, బడి బయట ఉన్న వారి వివరాలను పరిశీలించారు. ఎంఈఓ నర్సింగరావు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం


పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న డీపీఓ నిర్మలాదేవి, జెడ్పీ సీఈఓ రాజ్‌కుమార్

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామ సచివాలయం–2లో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను జిల్లా ఇన్‌చార్జి డీపీఓ నిర్మలాదేవి, జెడ్పీ సీఈఓ రాజకుమార్ మంగళవారం సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.అక్టోబర్ –2 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు మండల సురేష్, ఈఓపీఆర్డీ జనార్దనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, ఈఓ జనార్దన రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దాత శంకరరావు, స్కూల్ సిబ్బంది

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలోని బధిరుల పాఠశాలలో విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు, కోడూరు ఉపసర్పంచ్ గేదెల శంకరరావు మంగళవారం మూడు పూటలా భోజనాలు ఏర్పాటు చేశారు. తన తండ్రి గేదెల తవిటినాయుడు వర్ధంతిని పురస్కరించుకుని విద్యార్థులకు అన్నదానం చేశానని శంకరరావు చెప్పారు.

29న విజయనగరంలో ర్యాలీ

విజయనగరం ఫోర్ట్: ప్రపంచ హృదయ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల29న స్థానిక తిరుమల మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు ఆస్ప త్రి నిర్వాహకులు డాక్టర్ కె.తిరుమల ప్రసాద్ తెలిపారు. తిరుమల ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 29న ఉదయం కోట వద్ద ఎస్పీ దీపికా పాటిల్ ర్యాలీని ప్రారంభిస్తారన్నారు. ర్యాలీ తిరుమల ఆస్పత్రి వర కు సాగనుందని, అనంతరం గుండె జబ్బులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వ హిస్తామని చెప్పారు. ఆస్పత్రిలో ఉదయం 7 గంటలకు ఉచిత గుండె తనిఖీలు నిర్వహిస్తామన్నారు.